


# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

ఆదివారం, 21 ఏప్రిల్ 2024




# పరదాల మహారాణిని ఇంటికి పంపే సమయం వచ్చేసింది



* విద్యార్థులతో పెట్టుకుంటే ఏమవుతుందో జగన్ తెలుసుకోవాలి
* అయిదేళ్లుగా 38 కేసుల్లో బెయిల్ మీద ఉన్న పాలకుడు జగన్
* జగన్ అవినీతి విషయంలో ఎన్డీయే పాలనలో జైలుకెళ్లడం ఖాయం
* శ్రీ మోదీతో చెప్పి జగన్ కు ప్రత్యేక జైలు సదుపాయం కల్పిస్తాం
* క్రిస్టియన్ల హక్కులకు ఏ మాత్రం భంగం కలగనివ్వం
* కాపులకు మేలు చేసే ఈబీసీ రిజర్వేషన్లను అన్యాయంగా జగన్ తొలగించారు
* గంగా నది మాదిరి గోదావరి ప్రక్షాళనకు కట్టుబడి ఉన్నాం
* జగన్ తో చేరి జక్కంపూడి రామ్మోహన రావు గారి పిల్లలు అవినీతిమయం అయ్యారు
* రాజానగరం వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'రాష్ట్ర పరదాల మహారాణిని నిన్న ఆదిత్య కళాశాల విద్యార్థులు బస్సు యాత్రలో ఏదో అన్నారని కోపం వచ్చింది. విద్యార్థులతో పెట్టుకుంటే ఏమవుతుందో మహారాణి తెలుసుకుంటే మంచిది. ఈ పరదాల మహారాణి బయటకు వస్తే... విద్యార్థులంతా జేజేలు కొడతారని భావించారు. విద్యార్థులు వేరుగా స్పందించడంతో ఇప్పుడు వారిని ఇబ్బందులు పెట్టే చర్యలకు దిగారు. ప్రజలు అన్నీ చూస్తున్నారు. ఈ మహారాణిని ఇంటికి పంపడానికి ప్రజలు ఎప్పుడో సిద్ధమై ఉన్నార'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. శాడిస్టిక్ మనస్తత్వం ఉన్న జగన్ కలుగులో ఎలుక లాంటివాడు.. ఎవరికి పేరు వచ్చినా తట్టుకోలేని స్వభావం. ఒక విచిత్రమైన మెంటాలిటితో చిత్ర పరిశ్రమను సైతం రాజకీయాల్లోకి లాగాలని చూశారని వ్యాఖ్యానించారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుదల విషయంలో ఎంతో హుందాగా ముఖ్యమంత్రితో మాట్లాడానికి వచ్చిన అభిమాన హీరోలను సైతం గేటు దగ్గర నుంచి నడిపించి, కనీసం భోజనం కూడా పెట్టకుండా కించపరిచి ఆనందం పొందిన వ్యక్తి అని అన్నారు. అజాత శత్రువుగా సినిమా పరిశ్రమలో ఉండే శ్రీ చిరంజీవి గారిని సైతం కించపరిచారన్నారు. శనివారం రాజానగరంలో వారాహి విజయభేరి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "ఉదయం లేస్తే మనందరికీ నీతులు చెప్పే ముఖ్యమంత్రి గత ఐదేళ్లుగా బెయిల్ మీద ఉన్నాడు. 38 కేసులు ఎదుర్కొని 16 నెలలు చిప్పకూడు తిన్న వ్యక్తి. ప్రతి శుక్రవారం వాయిదా ఎలా ఎగ్గొట్టాలి అని వణుకుతూ ఉంటాడు. రాబోయే ఎన్డీఏ ప్రభుత్వంలో జగన్ అవినీతి విషయంలో మళ్లీ జైలుకెళ్లడం ఖాయం. జగన్ ఎక్కడ కోరుకుంటే అక్కడ.. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీగారితో చెప్పి ప్రత్యేక జైలు ఏర్పాటు చేస్తాం. అవినీతి పరులను వదలమని రాజస్థాన్ రాష్ట్రంలో నిర్వహించిన సభ సాక్షిగా చెప్పిన శ్రీ నరేంద్ర మోదీ గారి గ్యారెంటీతో జగన్ జైలుకు వెళ్లడం ఖాయం.

*** నన్ను తిడితే కాదు... ప్రజలను వేధిస్తే కోపం వస్తుంది**

జగన్ ప్రతిసారి నన్ను వ్యక్తిగతంగా దూషిస్తే కోపం వస్తుందని భావిస్తాడు. అందుకే నోటికి ఏ మాట వస్తే ఆ మాట మాట్లాడతాడు. నన్ను వ్యక్తిగతంగా దూషించినా నాకు కాస్త అయినా కోపం ఉండదు. ఒక దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేస్తే కోపం వస్తుంది. అణగారిన వర్గాలకు అకారణంగా అన్యాయం చేస్తే కోపం వస్తుంది. బస్సు యాత్రలో చిన్న పూల మూట తగిలితే డ్రామాలు చేసి కంటిపైన పెద్ద స్టిక్కర్ వేసుకొని తిరుగుతున్న జగన్ కు 30 వేల మంది మహిళలు అదృశ్యమైతే ఏమాత్రం పట్టదు. ప్రతిసారి నా మీద పడి వ్యక్తిగతంగా ఏడవడం తప్ప పాలన కూడా చేతకాదు.

**★ వైసీపీ రహిత రాష్ట్రం కోసమే కూటమి**

ఈసారి రాష్ట్రంలో వైసీపీ పరిపాలన వస్తే రాష్ట్రం పూర్తిగా నాశనం కావడం ఖాయం అని తెలిసే మొదట నుంచి వైసీపీ రహిత రాష్ట్రం కోసం ప్రయత్నిస్తున్నాను. 2019 తర్వాత జనసేన పార్టీ బలం భారీగా పెరిగింది అని తెలిసినా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు.. మళ్లీ జగన్ రాకూడదు.. రాష్ట్రం నాశనం కాకూడదు అనే లక్ష్యంతోనే ఎన్నికలకు వెళ్తున్నాం. గోదావరి జిల్లాల్లో చాలా నియోజకవర్గాల్లో జనసేన నెంబర్ వన్ స్థానంలో ఉండి కూడా వెనక్కి తగ్గాం. ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలుసుకొని పదునైన వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాం.

*** క్రిస్టియన్లపై ఈగ వాలనివ్వను**

అన్ని మతాలను సంపూర్ణంగా నమ్మేవాడిని. అన్ని కులాలను గౌరవించే వాడిని. నా భార్య కూడా రష్యన్ క్రిస్టియన్ ఆర్థోడక్స్ విధానాలు పాటిస్తారు. నా పిల్లలకు సైతం మీరు ఏ మతాన్ని ఎంచుకున్న పర్వాలేదని, దానికి ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పిన వ్యక్తిని. జగన్ ఇప్పుడు రాష్ట్రంలో కొత్త పుకారు తీసుకొస్తున్నాడు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే... క్రిస్టియన్లకు కష్టకాలం తప్పదని తన బృందంతో ప్రచారం చేయిస్తున్నాడు. నేను మనస్పూర్తిగా అన్ని కులాలను సమంగా చూసే వ్యక్తిని. జగన్ జెరూసలేం ఎప్పుడు వెళ్లాడో తెలియదు కానీ నేను ఆయన కంటే ముందే జీసస్ నడియాడిన ప్రాంతాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో దర్శించినవాడిని. పిఠాపురం నియోజక వర్గానికి మొదటసారి వచ్చిన సందర్భంగా కూడా చారిత్రక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశాను. క్రిస్టియన్ సోదరులకు మనస్ఫూర్తిగా ఒకటే చెబుతున్నాను. మీ హక్కులకు, రక్షణకు ఏమాత్రం భంగం కలిగినా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సాక్షిగా పూర్తిగా అండగా నిలబడే బాధ్యత నేను తీసుకుంటాను. క్రిస్టియన్ సోదరులు జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి.

*** కాపులకు ఈబీసీ రిజర్వేషన్లు తొలగించిన వ్యక్తి జగన్**

ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన 5 శాతం రిజర్వేషన్లను జగన్ అధికారంలోకి రాగానే తొలగించిన వ్యక్తి. కాపులకు ప్రతి అంశంలోనూ అన్యాయం చేసిన వ్యక్తి. ఏటా కాపు కార్పొరేషన్ కు రూ. 2 వేల కోట్లు ఇస్తానని చెప్పి నిధులను దారి మళ్లించిన పాలకుడు. ఆఖరికి కాపు కార్పొరేషన్ కార్యాలయంలో టైపిస్ట్ కు కూడా జీతం ఇవ్వలేని దుస్థితికి తీసుకొచ్చాడు. తూర్పుగోదావరి లో జగన్ పర్యటించినప్పుడు కాపులకు రిజర్వేషన్ కల్పించలేను అని చెప్పినా కాపు నాయకులు మద్దతు ఇచ్చారు. 2014 –19 మధ్య అమలైన ఈబీసీ రిజర్వేషన్లు జగన్ పాలన మొదలు కాగానే ఎందుకు రద్దయ్యాయో జగన్ ను కాపు నాయకులు అడగాలి. ప్రతి దానికి నన్ను తిట్టడం మానేసి ... కాపుల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మంచి చేసే 5 శాతం రిజర్వేషన్ ఎందుకు తీసేశావు జగన్ అని అడగాలి. దీనికి జగన్ తో పాటు వైసీపీలో గెలిచిన కాపు ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలి. కాపు నేస్తం లబ్ధిదారులను కూడా భారీగా తగ్గించారు. 65 లక్షల మందికి పథకం అమలు కావాల్సి ఉండగా కేవలం 2.35 లక్షల మందికి మాత్రమే పథకం అమలవుతోంది. కాపు నేస్తంలో రూ. 354 కోట్లు లబ్ధిదారులకు అందించి ప్రచారానికి రూ. 200 కోట్లు ఖర్చు చేశారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తును తీసుకొని వాటిని మూలన పడేశారు.

*** సహవాస దోషంతో...**

6 నెలలు స్నేహం చేస్తే వారు వీరైపోతారు అన్నట్లుగా జగన్ సహవాసంలో కార్మిక నాయకుడుగా పేరున్న శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు గారి పిల్లలు ఇద్దరూ పాడైపోయారు. ప్రకృతి వనరుల దోపిడీలో, లే అవుట్ల పేరుతో 15 శాతం కమీషన్ల దందాలో ఆరితేరారు. ఆవ భూములతో సహ 600 ఎకరాలకు పైగా భూములను అత్యంత తక్కువ ధరకు కొని ఎక్కువగా పరిహారం పొందిన వ్యక్తులుగా చరిత్రలో మిగిలారు. ఆఖరికి కేంద్రం ప్రకటించిన భూసేకరణ చట్టం దుర్వినియోగం అవుతున్న నియోజకవర్గాలలో రాజానగరం ముందుంది. రాజానగరం నియోజక వర్గాన్ని గంజాయికీ, బ్లేడ్ బ్యాచ్ లకీ, బెట్టింగులకు కేంద్రం చేశారు. ఇరిగేషన్ ఏఈ మీద బహిరంగంగా దాడి చేయడం వీరి అహంకారానికి తార్కాణం. గ్రావెల్, మట్టి అమ్మకాల్లో ఆరితేరిపోయారు. ఒక్క ఇసుకలో రూ. 100 కోట్లు... జగనన్న ఇళ్ల పట్టాల పథకంలో రూ. 300 కోట్లు వెనకేసుకున్నారు. ఆఖరికి గ్రీన్ ట్రిబ్యూనల్ వీరి ఆగడాలు భరించలేక రూ. 3.03 కోట్ల జరిమానా విధించినా వీరి దోపిడీ ఆగలేదు. గోదావరిలో అందమైన ఇసుక తిన్నెలను మాయం చేశారు. ప్రకృతి సహజ సంపదను పూర్తిగా కాజేశారు. రాజానగరాన్ని పూర్తిగా అక్రమాలకు కేరాఫ్ గా మార్చారు.

**★ పోలవరం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాము**

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్ర షెకావత్ గారు ఓ సందర్భంలో నాతో మాట్లాడుతూ పోలవరాన్ని జగన్ ప్రభుత్వం ఏటీఎం మాదిరి వాడుకుందని చెప్పారు. పోలవరం అనేది ఆంధ్రుల జీవనాడి. పోలవరం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది. అన్ని ప్రాంతాల్లోనూ భూగర్భ జలాలు పెరుగుతాయి. పోలవరం పూర్తిచేసే బాధ్యతను ఎన్డీఏ ప్రభుత్వం కచ్చితంగా తీసుకుంటుంది. ఉత్తరాదిలో గంగానది ప్రక్షాళన మాదిరి శ్రీ నరేంద్ర మోదీ గారితో మాట్లాడి గోదావరి ప్రక్షాళన కు నడుం బిగించాలని కోరుతాం. నదిలో కలుస్తున్న మురుగునీటిని శుద్ధి చేసి పునర్ వినియోగం చేసేలా చూస్తాం. అలాగే విషపూరిత నీరు గోదావరిలో కలవకుండా చర్యలు తీసుకుంటాం. రాజమండ్రి – భద్రాచలం పాపికొండల పర్యాటక సర్క్యూట్ ను కేంద్రం అమలు చేసేలా చూస్తాం. జగన్ కు ఒకటే చెబుతున్నాను... పదే పదే వ్యక్తిగత దూషణలకు వెళితే నాకు కోపం రాదు. నువ్వు నా సతీమణిని పెళ్లాం అని సంభోదిస్తే ... నేను నిన్ను నా నాల్గో పెళ్లాం అని అనాల్సి ఉంటుంది. నా నాల్గో పెళ్లానికి కాకినాడలో అవమానం జరిగింది అని ప్రజలకు చెప్పాల్సి ఉంటుంది. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి కావడానికి ప్రణాళిక ప్రకారం సన్నద్ధం అవుతోంది. దానిలో యువశక్తే ప్రధాన బలం. రాష్ట్రంలోని యువశక్తిని పూర్తి నైపుణ్యంతో తీర్చిదిద్ది 2047 నాటికి దేశానికి వెన్నుముకగా తయారు చేస్తాం. ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తాం. ఆంధ్రప్రదేశ్ లో రానున్నది కూటమి ప్రభుత్వం. వైసీపీ పీఠాన్ని బద్దలు కొట్టడం ఖాయం. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా శ్రీమతి పురందేశ్వరి గారిని, రాజానగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలి" అని కోరారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 21 ఏప్రిల్ 2024




# వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తలలేని మొండెంగా మార్చింది



* ప్రజల ఆశలు వమ్ము చేసింది
* రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ గెలవాలి
* రాజానగరంలో ట్రిపుల్ ఇంజిన్ విజయం అవసరం
* కోరుకొండ వారాహి విజయభేరి సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి

శతఘ్ని న్యూస్: 'ప్రతి ఇంట్లో ఫ్యాను ఉండాలి. కానీ ఫ్యాను స్పీడు నాలుగు మించరాదు. రాష్ట్ర ప్రజలు దాన్ని 151కి పెంచేశారు. ఫలితంగా ఇళ్లు, గోడలు కూల్చేసి ఓట్లేసిన జనాన్ని శిధిలాల మధ్య కూర్చోబెట్టింద'ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, కూటమి బలపరచిన రాజమండ్రి బీజేపీ పార్లమెంటు అభ్యర్ధి శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి స్పష్టం చేశారు. ఐదేళ్ల క్రితం ప్రజలు ఎన్నో ఆశలతో అధికారం కట్టబెట్టిన ప్రభుత్వం అదే ప్రజల్ని నానా ఇబ్బందులు పెట్టిందన్నారు. వైసీపీ పాలనలో ఏ రంగానికి, ఏ వర్గానికి న్యాయం జరిగింది లేదని తెలిపారు. శనివారం రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ గ్రామంలో నిర్వహించిన వారాహి విజయ భేరీ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి పురంధేశ్వరి మాట్లాడుతూ "ఒకప్పుడు అభివృద్ధికి మారుపేరుగా ఉన్న రాష్ట్రం వైసీపీ దెబ్బకి తలలేని మొండెంలా, రాజధాని లేని రాష్ట్రంగా మిగిలింది. జగన్ రివర్స్ టెండరింగ్ దెబ్బకి పోలవరం నిర్మాణమే రివర్స్ అయిపోయింది. రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతుల జీవితాలు బజారున పడ్డాయి.

* యువతను, మహిళలను మోసం చేశారు

మెగా డీఎస్సీ పేరు చెప్పి యువతను మోసం చేశారు. నాణ్యత లేని మద్యం అమ్ముతూ శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారు. రాష్ట్రంలో ఏటా 15 నుంచి 20 శాతం మహిళల మీద దౌర్జన్యాలు పెరిగిపోయాయి. రైతులకు ధరల స్థిరీకరణ నిధి ఇస్తానని మాట తప్పారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆదుకుంటానన్నారు చేసింది లేదు. ఇలాంటి ప్రభుత్వం మనకి అవసరమా? డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమా ఆలోచించుకోవాలి. మోదీ గారి నాయకత్వంలో దేశం దూసుకుపోతోంది. పేదల కోసం నిలబడ్డ శ్రీ మోదీ గారి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి మరోసారి అధికారంలోకి రావాలి.

* హత్య జరిగితే కేసు పెట్టే దిక్కు లేదు

రాజానగరంలో కావాల్సింది.. డబుల్ ఇంజిన్ కాదు ట్రిపుల్ ఇంజిన్ విజయం. ఇక్కడ లా అండ్ ఆర్డర్ లేదు. గాంధీ బొమ్మసెంటర్ లో హత్య జరిగితే కేసు కూడా పెట్టలేని పరిస్థితి. 1200 ఎకరాల ఆలయ భూములు రిజిస్ట్రేషన్ సమస్యతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. గెలిచాక కోరుకొండలో మార్కెట్ యార్డు నిర్మించలేని జక్కంపూడి రాజా, గెలిచాక తాను మాత్రం బ్రహ్మాండమైన ఇల్లు కట్టుకున్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలి. రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాట పట్టాలంటే దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలి" అన్నారు.

* శ్రీ పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని వమ్ము కానివ్వం : శ్రీ బత్తుల బలరామకృష్ణ

రాజానగరం జనసేన అభ్యర్ధి శ్రీ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. "మొట్టమొదట సీటుగా ప్రకటించినందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాజానగరం ప్రజల మీద ఉంచిన నమ్మకాన్ని మనమంతా నిలబెట్టుకోవాలి. జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు సమిష్టిగా, ఐకమత్యంగా పోరాడి సీటు గెలిపించుకోవాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు యువత, రైతులు, మహిళల భవిష్యత్తు కోసం పడుతున్న తపన చూసి జనసేన జెండా పట్టాను. నా నమ్మకం వమ్ము కాదు. గోదావరి పక్కనే ఉన్నా రాజానగరం నియోజకవర్గానికి తాగు, సాగు నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ సమస్యలు తీర్చాల"ని నియోజకవర్గ సమస్యలను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి విన్నవించారు. ఈ సభలో మాజీ మంత్రి, తూర్పు గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీ కె.ఎస్.జవహర్, టీడీపీ ఇంచార్జి శ్రీ బొడ్డు వెంకట రమణ చౌదరి, బీజేపీ నేతలు శ్రీ నీరుకొండ వీరన్న చౌదరి, శ్రీ బొమ్ముల దత్తు తదితరులు పాల్గొన్నారు.

* భారీ ర్యాలీగా సభకు జనసేనాని

వారాహి విజయభేరీ సభకు తరలివచ్చిన ఆశేష జనవాహినితో కోరుకొండ జన సంద్రంగా మారింది. జన సైనికులతో పాటు టీడీపీ, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయజయధ్వానాలతో మద్దతు తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి హారతులు పట్టారు. పూల వర్షం కురిపించారు. సభ ఆద్యంతం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా జెండాలు ప్రదర్శిస్తూ నినాదాలతో హోరెత్తించారు. అంతకు ముందు మధురపూడి విమానాశ్రయం నుంచి కోరుకొండ వరకు జనసైనికులు భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది బైకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వాహన శ్రేణిని అనుసరిస్తూ మద్దతుగా నినాదాలు చేశారు. కూడళ్లలో మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్ల మీదకు వచ్చి పూల వర్షంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆహ్వానించారు.




## జనసేనాని పర్యటనలో ఈ జాగ్రత్తలు పాటించాలని మనవి

శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి విజయభేరి యాత్ర నేటి నుంచి నిరాటంకంగా కొనసాగుతుంది. రికరెంట్ ఇన్ఫ్లుయంజా కారణంగా ఊపిరితిత్తుల్లో నెమ్ముజేరి రోజూ ఏదో ఒక సమయంలో జ్వరంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు బాధపడుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి కారణంగా క్రేన్ గజమాలలు ఏర్పాటు చేయవద్దు. అదే విధంగా కరచాలనాలు, ఫోటోల కోసం ఒత్తిడి చేయవద్దని మనవి. పూలు జల్లినప్పుడు నేరుగా ఆయన ముఖం మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ మేరకు పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 21 ఏప్రిల్ 2024





## సమష్టి పోటీ.. ఐకమత్య పోరు... ఉమ్మడి విజయమే లక్ష్యం



* 175 నియోజకవర్గాల్లో మూడు పార్టీలు పోటీ చేసినట్లు భావించాలి
* మూడు పార్టీల కలివిడితనం పోలింగ్ బూతుల్లోనూ కనిపించాలి
* జనసేన రిస్క్ తీసుకొని మరీ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచింది
* శ్రీ చంద్రబాబు లాంటి నాయకుడిని కావాలని వేధించిన వైసీపీ ప్రభుత్వం
* నా వంతుగా ఆయనకు కీలక సమయంలో అండగా నిలిచాను
* పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: 'పిఠాపురంలో కేవలం పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నట్లు భావించాల్సిన అవసరం లేదు. ఇక్కడ వ్యక్తి విజయం కంటే కూటమి విజయం ముఖ్యం. నేను గెలిస్తే శ్రీ వర్మ గారు గెలిచినట్లే. ఈ ఎన్నికలు సమష్టి పోటీ అని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు భావించాల'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. శనివారం మధ్యాహ్నం యు.కొత్తపల్లిలో పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ పిఠాపురం ఇంఛార్జి శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ గారు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను శ్రీ పవన్ కళ్యాణ్ గారు కత్తిరించి చంద్రబాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "దార్శనికుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి జన్మదినం రోజున పిఠాపురంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు భావించాలి. ప్రతి చోట జనసేన పోటీ చేసినట్లు జన సైనికులు, వీర మహిళలు భావిస్తే... ప్రతి చోట తెలుగుదేశం పార్టీ పోటీ చేసినట్లు తెలుగుదేశం కార్యకర్తలు భావించాలి. అలాగే బీజేపీ కార్యకర్తలు కూడా తాము 175 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు భావించి, మూడు పార్టీల కార్యకర్తలు ఐకమత్యంగా పోరాడితేనే ఉమ్మడి విజయం అద్భుతంగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం బలంగా ఏర్పడుతుంది.

### * వైసీపీ పాలనకు ముగింపు పలకాలనేదే లక్ష్యం

రాష్ట్రంలో వైసీపీ పాలన ముగిసి సుస్థిరమైన పాలన ప్రజలకు అందాలనే ఆకాంక్షతోనే తెలుగుదేశం పార్టీ క్లిష్ట సమయంలో ఆ పార్టీకి జనసేన అండగా నిలిచింది. అటు ఇటు అయితే జనసేన పార్టీ ఉనికికే ప్రమాదం అని తెలిసినా ఆ రోజు రాజమండ్రి జైలుకు వెళ్లి శ్రీ చంద్రబాబు గారిని పరామర్శించిన వెంటనే పొత్తు నిర్ణయం తెలియజేశాం. బీజేపీ సైతం తరువాత కూటమిలోకి రావడంతో వైసీపీ పతనం ఖాయమైంది. తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ గల పార్టీ కాబట్టే కీలక సమయంలో ఆ పార్టీకి అండగా నిలిచిచాం. శ్రీ చంద్రబాబు గారి లాంటి వ్యక్తిని వైసీపీ వేధిస్తూ.. కావాలని జైల్లో పెట్టిన సమయంలో ఆయనకు వెన్నుదన్నుగా నిలిచాం. ఈ రాష్ట్రంలో వైసీపీ పాలనకు అంతం పలకాలి అన్నదే దీని వెనకున్న అర్థం. దీనిని రెండు పార్టీల కార్యకర్తలు సూక్ష్మంగా ఆలోచించి సమష్టిగా ముందుకు కదలడం చూస్తే ముచ్చటగా ఉంది. ఇదే స్ఫూర్తిని పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లి కూటమి ప్రభుత్వానికి బలమైన పునాది కార్యకర్తలు వేయాల"ని అన్నారు. పిఠాపురం టిడిపి ఇంచార్జ్ శ్రీ వర్మ గారు మాట్లాడుతూ "పొత్తులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 144 స్థానాల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు టీడీపీని మోస్తుంటే, 21 స్థానాల్లో శ్రీ చంద్రబాబు నాయుడు గారు జనసేనను మోస్తున్నారు. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు, ఎంపీ అభ్యర్థిగా శ్రీ ఉదయ్ శ్రీనివాస్ బరిలో ఉన్నారు. టీడీపీ అధినేత ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యకర్త వీరిరువురినీ భారీ మెజారిటీతో గెలిపించాల"ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జనసేన పార్టీ లోక్ సభ అభ్యర్థి శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు శ్రీ తుమ్మల బాబు, జనసేన, టిడిపి నేతలు డా. జ్యోతుల శ్రీనివాస్, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ గిరిష్ వర్మలు పాల్గొన్నారు.

## జనసేనాని నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి!




శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: 21వ తేదీ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించే పవన్ కళ్యాణ్ బహిరంగ సభను, 22వ తేదీ సోమవారం నామినేషన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని నరసాపురం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులకు పవన్ కళ్యాణ్ పర్యటన వివరాలను ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తనకు అవకాశం వచ్చిందని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కూల్చివేతలతో ప్రారంభమైన జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. నరసాపురం నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. ప్రధానంగా త్రాగునీరు, రోడ్లు నియోజకవర్గంలో పెద్ద సమస్యగా మారింది అన్నారు. ముఖ్యమంత్రి జగన్ నర్సాపూర్ పర్యటన సందర్భంగా 3,300 కోట్లతో శంకుస్థాపన చేసిన పనులు ఏ ఒక్కటి నేటికీ పూర్తి కాలేదు అన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నాయకర్ హామీ ఇచ్చారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి కన్వీనర్ మేకల సతీష్ లు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన కూటమి అభ్యర్థి నాయకర్ను గెలిపించడానికి ప్రజలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు అన్నారు. గత ఐదు సంవత్సరాలు కాలంలో అన్ని రకాల రైతంగం తీవ్రంగా నష్టపోయారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలను వైసిపి ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం 10 సంవత్సరాల వెనక్కి వెళ్లిందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలంటే తక్షణం జగన్ను గద్దె దించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజును పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేశారు. సమావేశంలో కూటమి నాయకులు జక్కం బాబ్జి, కలవకొలను తాతాజీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వర్ధనపు ప్రసాద్, వలవల నాని, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవి, కొల్లు పెద్దిరాజు, గంట కృష్ణ, కంచర్ల నాగేశ్వరావు, పోలిశెట్టి నళిని తదితరులు పాల్గొన్నారు.


## జనసేన పార్టీలో చేరిన చిత్రాడ వైసిపి నాయకులు!

శతఘ్ని న్యూస్: పిఠాపురం: చిత్రాడ జనసేన నాయకులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొణిదెల నాగబాబు సమక్షంలో వైసిపి పార్టీకి చెందిన సీనియర్ నాయకులు 100 మంది పెద్దలు, యువకులు జనసేన పార్టీలో చేరారు. పిఠాపురం గోకులం గ్రాండ్ లో కొణిదెల నాగబాబు వీరికి పార్టీ కండువా వేసి సాధనంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఎలక్షన్ కి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని యువతులకు పెద్దలకు తెలియజేశారు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి భారీ స్థాయిలో జనసేనలో చేరికలు పెరిగిపోయాయన్నారు. ఎన్నికల్లో జనసేన ప్రభంజనం సృష్టించడం ఖాయమని లక్ష ఓట్లు మెజార్టీతో పవన్ కళ్యాణ్ గారిని నెగ్గించుకుంటామని ఇంకా పిఠాపురం నియోజకవర్గంలో వైసిపి నాయకులు జనసేన తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల తర్వాత వైసిపి పార్టీ ఖాళీ అవుతుందన్నారు. పార్టీలో చేరిన వారు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను అనుగుణంగా పని చేసి అధికారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయినింగ్ అయినా నాయకులు మాజీ ఎంపీటీసీ వెన్న రాంబాబు, పేర్నిడి పెద్ద, కోటిపల్లి మంగరాజు, మొగిలి దొరబాబు, బావిశెట్టి రాజు, కంద చక్రబాబు, బావిశెట్టి నాగబాబు, బస్వా కొండబాబు, శిగతాపు ప్రసాద్, మల్లె పాము తాతీలు, మరియు జనసైనికులు, నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 21 ఏప్రిల్ 2024


# వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరవు



* అబద్దపు హామీలతో మహిళలను మోసగించిన శ్రీ జగన్మోహన్ రెడ్డి
* రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుంది
* రాష్ట్రంలో గంజాయి, మద్యం ఏరులై పారుతోంది
* జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో జనసేన, టీడీపీ, బీజేపీ మహిళ నేతలు

శతఘ్ని న్యూస్: వైసీపీ అరాచక పాలనలో ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలైందని జనసేన, టీడీపీ, బిజెపి రాష్ట్ర మహిళా నేతలు విమర్శించారు . శనివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కీర్తన, ఏపీ డ్వాక్రా , అంగన్వాడి సంఘాల అధ్యక్షురాలు, టిడిపి మహిళా నేత శ్రీమతి ఆచంట సునీత, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి సాదినేని యామినీ శర్మ పాల్గొన్నారు.

* మహిళలకు జగన్ సమాధానం చెప్పాలి: శ్రీమతి కీర్తన, జనసేన

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులైన మహిళల్ని మోసగించిన ఘనుడు సిఎం శ్రీ జగన్మోహన్ రెడ్డి. నవరత్నాల పేరుతో ప్రజల్ని నయవంచన చేశారు. అమలు సాధ్యం కానీ అసత్య హామీలతో ప్రజల్ని మోసగించారు. మద్య నిషేధం పేరుతో మహిళల ఓట్లు దండుకొని సిఎం శ్రీ జగన్ అధికారం చేజిక్కించుకున్నారు. ప్రభుత్వం మద్యం వ్యాపారం చేసి వేల కోట్లు దండుకొని పేదల కుటుంబాల్లో చీకటి నింపింది. రాష్ట్రంలో మహిళలపై విపరీతమైన దాడులు పెరిగిపోయాయి. మహిళలపై ఏటేటా అఘాయిత్యాలు పెరిగిపోతూ ఆందోళన కలిగించేలా రాష్ట్రంలో పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో ఇప్పటివరకు 30 వేలమందికి పైగా ఆడ బిడ్డలు, మహిళలు మిస్సయ్యారు. వీటిపై సిఎం శ్రీ జగన్ నేటికీ స్పందించలేదు. కనీసం ఈ ఘటనలపై పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష జరపలేదు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా పని చేసిన వాసిరెడ్డి పద్మ గారు మహిళలపై జరుగుతున్న దాడులపైన, మిస్సింగ్ కేసులపైనా ఏనాడు స్పందించలేదు. ఆడబిడ్డలను వ్యభిచార కూపంలోకి నెట్టేస్తున్నా ఆమె స్పందించకపోవడం దారుణం. సిఎం శ్రీ జగన్ మహిళల్ని కేవలం ఓటు బ్యాంకు గానే పరిగణిస్తున్నారు. మహిళలకు అన్యాయం జరిగితే గన్ను కన్నా జగన్ ముందుకొస్తానని మాట ఇచ్చి మహిళల్ని నమ్మించి మోసం చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సిఎం సమాధానం చెప్పాలి. పవన్ కళ్యాణ్ గారు మహిళా లోకానికి భరోసాగా నిలిచారు కాబట్టే శ్రీ జగన్ వెన్నులో వణుకు మొదలైంది. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు నిరోధించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం. మహిళల రక్షణ కోసం ఏర్పాటైన చట్టాలు కఠినంగా అమలుకావడం లేదు.

* మహిళాలోకం కూటమి వెంట నడిచేందుకు సిద్ధం: శ్రీమతి యామినీ శర్మ , బీజేపీ

వైసీపీ డిక్షనరిలో అ అంటే అఘాయిత్యాలు, అరాచకాలు .. ఆ అంటే ఆగని దాడులు, ఇ అంటే ఇంటింటికి భద్రత ఉందా అనేలా పరిస్థితులున్నాయి. వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు. పేదల రక్తాన్ని తాగేలా ప్రభుత్వం మద్యాన్ని ఏరులై పారిస్తుంది. నేనున్నాను ..నే విన్నాను అని చెప్పిన సిఎం శ్రీ జగన్ మోహన్ రెడ్డికి పేదల సమస్యలు పట్టడం లేదు. ఇసుకను సామాన్యులకు అందనీయకుండా 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టగొట్టారు. అసంఘటిత రంగాన్ని నమ్ముకున్న లక్షలాది మంది పేదలు రోడ్డున పడ్డారు. మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చిన వైసీపీ ప్రభుత్వంలో అవినీతి, అరాచకం రాజ్యమేలుతోంది. ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారు మహిళల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ దేశంలోనే అత్యున్నతమైన రాష్ట్రపతి, గవర్నర్ పదవులు మహిళలకు కేటాయించి వారికి సముచిత స్థానం కల్పించారు. రాజ్యాంగ పదవుల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికే దక్కుతుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి మహిళా నేతలు, కార్యకర్తలపైనా అనేక దాడులు జరుగుతున్నాయి. దేశంలో అభివృద్ధి పాలన జరుగుతుంటే రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతోంది. మహిళల ఆర్థికాభివృద్ధికి జగన్ సర్కార్ చేసింది శూన్యం. రాష్ట్రంలో హోం మంత్రులుగా పని చేసిన ఇద్దరు మహిళలు రబ్బర్ స్టాంపులే. రాష్ట్రంలో ఆడ బిడ్డల అదృశ్యంపై శ్వేత పత్రం విడుదల చేయాలి. అంగన్వాడి, ఆశా వర్కర్లు, అమరావతి మహిళా రైతులపై మగ పోలీసులతో భౌతిక దాడులు చేయించిన ప్రభుత్వం ఇది. తమ శాఖల విధులు తెలియని మంత్రులు బూతు పురాణాల్లో నిష్ణాతులు, బూతులు మాట్లాడే కొందరు మంత్రుల్ని, ఎమ్మెల్యేలను సిఎం శ్రీ జగన్ సౌమ్యులు అని సంభోధించడం సరికాదు. కేంద్రం వికసిత్ భారత్ గా ఉంటే ఏపీలో వినాష్ ఆంధ్ర పాలన నడుస్తోంది. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కూటమిని స్వాగతిస్తున్నారు.

* మహిళలను మోసం చేయడంలో మాస్టర్ జగన్: శ్రీమతి ఆచంట సునీత, టీడీపీ

మహిళల్ని మోసం చేయడంలో జగన్ మాస్టర్స్ చేశారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు ఎక్కువయ్యాయి. ఒక్క ఛాన్స్ పేరుతో సిఎం శ్రీ జగన్మోహన్ రెడ్డి అధికారం చేజిక్కించు కున్నారు. అంగన్వాడీ, ఆశా, డ్వాక్రా మహిళల్ని ప్రభుత్వం మోసగించింది. కోటి మంది మహిళల్ని ఆసరా పేరుతో ఋణ మాఫీ చేస్తానని మోసగించారు. డ్వాక్రా సంఘాల్లోని సభ్యులను వైసీపీ మీటింగులకు తరలించేందుకే వినియోగిస్తున్నారు. సిద్ధం పేరుతో సిఎం శ్రీ జగన్ చేపట్టిన యాత్రలకు ప్రజాదరణ కరవైంది. డ్వాక్రా మహిళల్ని బెదిరించి మీటింగులకు తరలిస్తున్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు దాచుకున్న పొదుపు సొమ్ము రూ. 30 వేల కోట్లు ప్రభుత్వం దొంగిలించి ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. అభయ హస్తం ద్వారా మహిళలు దాచుకున్న రూ. 2500 కోట్లు ప్రభుత్వం కొల్లగొట్టింది. 130 సంక్షేమ పథకాలు ప్రభుత్వం ఎత్తి వేసింది. గత ప్రభుత్వం రూ. 23 వేల కోట్లు ఋణ మాఫీ చేసింది. ప్రభుత్వం మద్యపాన నిషేధం చేయకపోగా నాసిరకం మద్యాన్ని విక్రయించి పేద కుటుంబాలను కొల్లగొడుతున్నారు. దిశా చట్టానికి చట్టబద్దత రాలేదు. ఈ విషయంలోనూ స్త్రీలను మోసగిస్తోంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరవయ్యాయి. సిఎం శ్రీ జగన్ తన సొంత చెల్లెళ్ళకు న్యాయం చేయకుండా కాలం వెళ్లదీస్తున్నారు. పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితంపై సిఎం మాట్లాడటం సరికాదు. రానున్న కాలంలో ఎన్డీయే కూటమిలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కానుంది.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి మెట్ల రమణబాబు ముఖ్యఅతిథిగా వచ్చి కేక్ కట్ చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ పట్టణ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, ఛాంబర్ అధ్యక్షులు బోణంసత్యవరప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కర్రి రామస్వామి (దత్తుడు), నల్లా స్వామి మాకిరెడ్డి పూర్ణిమ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## కదం తొక్కిన కారిపాకం జనసైనికులు జనసేన నాయకులు!



శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం: వరదయపాలెం మండలం, కారిపాకం పంచాయతీ మరియు గ్రామంలో జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూలం జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నాయకుల అధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించి ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభించడం పెట్టడం జరిగింది. అడుగు అడుగున కోనేటి ఆదిమూలంకి జననీరాజనాలు పట్టిన కారిపాకం మహిళలు, ప్రజలు, ప్రచార కార్యక్రమంలో ఉత్సాహం మూడు పార్టీల కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షలు అంబటి చిరంజీవి యాదవ్, ఉపాధ్యాక్షుడు తులసి రామ్, టి.ఎస్. శిరిష వరదయ్యపాలెం, మండల నాయకుడు కులశేఖర్ రెడ్డి, ప్రధానకార్యదర్శులు యంపళ్ళ వెంకటేష్, వసంత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు మునిరత్నం, ప్రసాద్, కార్యకర్తలు హరి బాబు, వెంకటేష్, వెంకటరమణ, సాయి కుమార్, బాలకృష్ణ, వెంకటేష్, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 21 ఏప్రిల్ 2024




# వైసీపీని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు



* ముఖ్యమంత్రిలో ఓటమి భయం కనిపిస్తోంది
* శ్రీ పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై జగన్ వ్యాఖ్యలు హేయం
* ఎన్నికల నియమావళికి తూట్లు పొడుస్తున్న ముఖ్యమంత్రి
* జనసేన కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిరెడ్డి శివశంకర్

శతఘ్ని న్యూస్: జనసేన అదినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితంపై సిఎం శ్రీ జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు హేయమైనవని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. ముఖ్యమంత్రిలో ఓటమి భయం కనిపిస్తోందనీ, అందుకే దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారు అన్నారు. శనివారం ఉదయం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శివశంకర్ మాట్లాడుతూ "బాధ్యతాయుతమైన సిఎం పదవిలో ఉన్న వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పలుమార్లు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మీనాకు ఫిర్యాదు చేశాం. అయినప్పటికి జగన్ తీరులో మార్పు లేకుండా జగన్ అసభ్య పదజాలం, వ్యక్తిగత జీవితంలో చొరబడటం దుర్మార్గం . బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఎన్నికల నియమావళిని పాటించకుండా తూట్లు పొడుస్తూ అపహాస్యం చేసేలా వ్యక్తి గత దూషణలు చేయడం సరికాదు. ఎన్నికల కోడ్ దేశవ్యాప్తంగా అమలవుతోంది. కోడ్ ను సాక్షాత్తు ప్రధానమంత్రి, అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు, రాజకీయ నాయకులు కచ్చితంగా పాటిస్తారు. ఎన్నికల నియమావళి ప్రకారం అనుచిత వ్యాఖ్యలు చేయకూడదు. జగన్ ఇంగిత జ్ఞానం లేకుండా వ్యక్తి గత జీవితంపై దాడులకు పాల్పడటం, నిరాధార ఆరోపణలు చేయడం దారుణం. జగన్ రాజకీయ లబ్ధి పొందాలనే దురాలోచనతో నిందలు మోపుతున్నారని ప్రజలు గ్రహించారు. అందుకే చీత్కరించుకుంటున్నారు. జగన్ ద్వంద్వ వైఖరిని అందరూ గమనిస్తున్నారు. పొత్తుల గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం ద్వారా తన భయాన్ని బయటపెట్టుకొంటున్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ పార్టీలు సైద్ధాంతికంగానూ, రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పొత్తులు ఏర్పాటు చేసుకుంటాయి. జనసేన, టిడిపి, బీజేపీ పొత్తులపై ప్రశ్నించే స్థాయి జగన్ కు లేదు. 2024 పొత్తుల ప్రక్రియలో పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర ప్రజల క్షేమం, రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా తాను నష్టపోయినా పొత్తులతో ముందుకెళ్లారు. పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలను ప్రజలు స్వాగతిస్తున్నారు.

* రాష్ట్రంలో ఎక్కడి నుండైన పోటీ చేసే సత్తా జనసేనానికుంది

రాష్ట్రంలో ఏ నియోజక వర్గం నుంచైనా పోటీ చేసే సత్తా పవన్ కళ్యాణ్ గారికి మాత్రమే ఉంది . జగన్ కేవలం పులివెందులకే పరిమితమయ్యారు. పులివెందుల దాటితే జగన్ ఎందుకూ పనికిరారు. ఆయన తల్లి వై ఎస్ విజయమ్మ గారు విశాఖలో పోటీ చేసి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారని మరచిపోవద్దు. పవన్ కళ్యాణ్ గారి పోటీ చేసే నియోజక వర్గాల మార్పు గురించి జగన్ మాట్లాడటం వైసీపీ ఓటమి భయానికి నిదర్శనం. 130 సార్లు బటన్ నొక్కి రూ. 2.75 లక్షల కోట్లు పంచానని గొప్పలు చెప్పుకునే సిఎం జగన్ కు ప్రజలు రానున్న ఎన్నికల్లో కేవలం రెండు బటన్లు నొక్కి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్దంగా ఉన్నారు. పెత్తందార్లు పేదలకు మధ్య యుద్ధం అని చెప్పుకునే శ్రీ జగన్ పేద ప్రజానీకానికి చేసిందేమి లేదు. వ్యవసాయానికి దశ దిశ లేని పథకాలు ప్రకటించారు కానీ వాటిలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు కాలేదు. రైతులకు ప్రభుత్వం అధికారికంగా ఇచ్చిన పట్టాలపై రాజముద్రిక ఉంటుంది. అందుకు విరుద్ధంగా రైతుల సొంత భూహక్కు కల్గిన పట్టాలపై శ్రీ జగన్ తన ఫోటో వేసుకోవడం హాస్యాస్పదంగా ఉంది. దీని వెనుక జగన్ కున్న ఉద్దేశ్యాలు ప్రజలు గమనించాలి.

* వైఎస్సార్ సున్నా వడ్డీ స్కీం తో పేదలకు మిగిలింది గుండు సున్నా

ఈ ప్రభుత్వం తెచ్చిన వైఎస్సార్ సున్నా వడ్డీ స్కీంతో పేదల బతుకులకు మిగిలింది గుండు సున్నా మాత్రమే. ఈ పథకం ద్వారా అర్హులైన పేదలకు ఎటువంటి లబ్ధి చేకూరలేదు. చిన్న సన్నకారు రైతులకు ఇందులో ఎటువంటి వడ్డీ లేకుండా లక్ష రూపాయల ఆర్థిక ఋణం ఇచ్చామని వైసీపీ గొప్పలు చెబుతోంది. ఈ పథకం ద్వారా ఎంతమందికి లబ్ధి చేకూరిందో జగన్ చెప్తే ప్రజలకు అసలు విషయం వెల్లడవుతుంది. రైతులను, పారిశ్రామికవేత్తలను, నిరుద్యోగులను, భవన నిర్మాణ కార్మికులను... ప్రతి వర్గాన్నీ వంచించింది. నిరుద్యోగులు పెరిగిపోయి, ఉపాధి కల్పన లేని రాష్ట్రంగా ఏపీ దేశంలో ప్రథమ స్థానంలో ఉంది అనేది వాస్తవం. పేదల పక్షాన పోరాడింది పవన్ కళ్యాణ్ గారు మాత్రమే. విశాఖలో భవన నిర్మాణ కార్మికుల పక్షాన విశాఖలో మార్చ్ ఫాస్ట్ చేసి వారికి అండగా నిలిచారు. కౌలు రైతులకు ఆర్థిక సాయం అందించిన నాయకుడు పవన్ కళ్యాణ్ గారు అనేది ఎవరూ మరచిపోరు" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు శ్రీ అక్కల రామ్మోహన రావు, శ్రీ అజయ్ వర్మ ఠాకూర్ పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పల్లెలో ప్రచారంలో పాల్గొన్న యల్లటూరు శ్రీనివాస రాజు

శతఘ్ని న్యూస్: రాజంపేట: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, నందలూరు మండలం నాగిరెడ్డి పల్లెలో జనసేన, బిజెపి, టిడిపి కూటమి బలపరిచిన రాజంపేట పార్లమెంటు మరియు అసెంబ్లీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిని మరియు సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇప్పుడు ఉన్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపాలని యల్లటూరు శ్రీనివాస రాజు పిలుపునిచ్చారు. సీనియర్ మైనారిటీ నాయకులు కమాల్ బాషా ఆహ్వానం మేరకు వారి నివాసంకు వెళ్లిన నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ టి సి ఛైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, మాజీ నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాడపూరి హేమలత,మాజీ అగ్రికల్చరల్ మార్కెట్ ఛైర్మన్ యెద్దల సాగర్, జయచంద్రా రెడ్డి, సర్పంచ్ రాము, తోట శివశంకర్, శివారెడ్డి, సునీత వర్మ, నాగేశ్వరరావు, నరేంద్రరాజు, మురళి, ఆదినారాయణ, ఆకుల చలపతి, గురివిగారి వాసు, ప్రశాంత్ భారతాల, ప్రశాంత్ తిప్పాయపల్లె, సునీల్, వంశీ, నాని, కార్తిక్, జాని, వినయ్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరపురంలో జనసేన, బీజేపీ, టీడీపీ పార్టీల ఇంటింటా ప్రచారం



శతఘ్ని న్యూస్: మదనపల్లె: కొల్లబైల్ పంచాయతీ, వెంకటేశ్వరపురం వినాయక గుడి వీది దర్గా రోడ్డు మరియు గుడి ఉత్రము వైపు వీధులలో ఇంటి ఇంటికి బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి బీజేపీ గుర్తు తామర పువ్వుకు ఒక ఓటు తెలుగుదేశం, టీడీపీ అభ్యర్థి షాజహాన్ బాషా సైకిల్ గుర్థుకు ఒక ఓటు వేయాలని అని అభ్యర్థించిన బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు బీజేపీ బండి ఆనంద్, జనసేన శివరాం రాయల్, వెంకట రాజు, కృపానంద, హరిబాబు, నాగేంద్ర, బాలాజీ, వేణు రామకృష్ణచలపతి ప్రసాద్ కుమార్ అర్జున జనసేన బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## జనసేన అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి ప్రచారం

శతఘ్ని న్యూస్: కోనసీమజిల్లా: కోనసీమ పి. గన్నవరం నియోజకవర్గంకూటమి –జనసేన అభ్యర్థి గిడ్డి సత్య నారాయణ మామిడికుదురు మండలం, దొడ్డవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 21 ఏప్రిల్ 2024




## తాడేపల్లిగూడెంలో వైసీపీకి భారీ షాక్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ తగిలింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడు, ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షుడు మారం వెంకటేశ్వరరావు శనివారం సుమారు 500 మంది అనుచరులతో జనసేన పార్టీలో చేరారు. జనసేన నియోజకవర్గం ఇంచార్జ్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో మారం కుమారుడు గిరీష్, కొడాలి సత్యనారాయణ లతోపాటు మరో 500 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ చేరికల సందర్భంగా పట్టణంలోని ఎస్వీఎస్ సర్కిల్ నుంచి ఎం వి ఆర్ లాడ్జి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బొలిశెట్టికి గజమాలతో స్వాగతం పలికి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన, తాడేపల్లిగూడెంలో మంత్రి కొట్టు అవినీతి వ్యవహారంతో తాడేపల్లిగూడెం వాసులందరూ బెంబేలెత్తిపోతున్నారని ఈ రాక్షస పాలనకు అంతం పలకాలని ఎదురుచూస్తున్నారు అన్నారు. తమ సొంత కాళ్లపై నిలబడే వ్యాపారం చేసుకునే వారు కూడా స్వేచ్ఛగా తాడేపల్లిగూడెంలో ఉండలేకపోతున్నారన్నారు. దానికి నిదర్శనమే ఈ చేరికలనీ స్పష్టం చేశారు.

## టీడీపీ యువనేతల ఆధ్వర్యంలో సీబీఎన్ జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: మర్రిపాడు మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్దతెలుగు జాతి ముద్దు బిడ్డ, తెలుగుదేశం పార్టీ రధ సారధి మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన శుభ సందర్భంగా ముప్పాళ్ల వెంకట చౌదరి, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన సర్పంచ్ షేక్ బీబీజన్, వైస్ సర్పంచ్ గంగవరపు చెన్నపనాయుడు,మాజి సర్పంచ్ బాణం వెంకటేశ్వర్లు అధ్యక్షతన 74కేజీల భారీ కేకును కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భానసంచా పేల్చి తమ అభిమానాన్ని ఆకాశమే హద్దుగా చూపించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ ఆత్మకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని అ మహానేత చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల మనోకీర్తిని పెంచిన మహానుభావుడు అని రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్ధ రాజకీయ నాయకుడని చెప్పుకోవడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అటువంటి మహానుభావుడి జన్మదిన వేడుకలు అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని మహానేత చంద్రబాబు నాయుడి ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ల వెంకట చౌదరి, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు, సర్పంచ్ షేక్ బీబీజన్, వైస్ సర్పంచ్ గంగవరపు చెన్నపనాయుడు, జనసేన మండల కన్వీనర్ ఓరుగంటి ప్రమీల, మాజి సర్పంచ్ బాణం వెంకటేశ్వర్లు, గంగినేని కొండలరావు, గంగినేని శ్రీనివాసులు, మద్దిపాటి రవి, గంగినేని ప్రసాద్ జనసేన నాయకులు పెనుమాది నరసింహ గంటా అంజి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దేవ వరప్రసాద్ నామినేషన్

శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గ జనసేన టీడీపి బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవ వరప్రసాద్ నామినేషన్ దాఖలు చేసారు. శనివారం ఉమ్మడి పార్టీల నాయకులతో కార్యకర్తలతో భారీ ర్యాలీగా వచ్చి రాజోలు ఆర్డిఓ ఆఫీస్ నందు వరప్రసాద్ నామినేషన్ దాఖలు చేసారు. వీరి వెంట తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు ఉన్నారు.



## బడేటి చంటి నామినేషన్ ను విజయవంతం చేయండి



శతఘ్ని న్యూస్: ఏలూరు: ఏప్రిల్ 23వ తేదీన మంగళవారం ఏలూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏలూరు జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ఏలూరు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.. శనివారం సాయంత్రం అమీనాపేటలో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో కూటమి అభ్యర్థి బడేటి చంటి, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాం, మాజీ ఎమ్మెల్యే దివంగత బడేటి బుజ్జి అల్లుడు కొట్టు మనోజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న అవినీతి రాక్షస పాలన నుండి మనం విముక్తి పొందాలంటే ఉమ్మడి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాల పేరుతో అభివృద్ధిని కుంటుపడేలా చేసిన ఘనత ప్రస్తుత సీఎం జగన్ రెడ్డికే చెల్లిందని జగన్ పాలనలో రాష్ట్రం మరో ఐదేళ్లు వెనక్కి పోయిందని విమర్శించారు. ఏలూరులో ఎన్నో రకాల సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలు పరిష్కారం కావాలంటే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. రానన్న రోజుల్లో ఏలూరు నియోజకవర్గం కూటమి అభ్యర్థుల విజయంతో దేదీప్యమానంగా వెలుగొందుతుందని రెడ్డి అప్పలనాయుడు అన్నారు. 23 వ తేదీన ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద నుండి ప్రారంభమయ్యే కూటమి అభ్యర్థి బడేటి చంటి గారి నామినేషన్ వేడుకల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.. అనంతరం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులతో పాటు జనసేన జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శులు బొత్స మధు, కందుకూరి ఈశ్వరరావు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, నాయకులు నూకల సాయి ప్రసాద్, బోండా రాము నాయుడు, అరవింద్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, వీరమహిళలు కొసనం ప్రమీల, గాయత్రి, తుమ్మపాల ఉమా దుర్గ, గుదే నాగమణి భారీ సంఖ్యలో డివిజన్ ప్రజలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## యల్లటూరుకు ఘనసన్మానం

శతఘ్ని న్యూస్: రాజంపేట పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలకు ఎన్నికల సమన్వయకర్తగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించిన సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజుని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన నందలూరు జనసేన నాయకులు, కార్యకర్తలు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన బలంగా ఉన్న ప్రతి పంచాయితీ మరియు బూత్ నందు పొత్తు ధర్మం పాటిస్తూ కూటమిలోని నాయకుల గెలుపుకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందలూరు జనసేన నాయకులు ప్రశాంత్ భారతాల, పైడికొండ్ల సుబ్రమణ్యం, తిప్పాయపల్లి ప్రశాంత్, పైడికొండ్ల సునీల్ గౌడ్, భత్యాల వినయ్, పోలిపోగు శ్రీకాంత్, మిరియం నాని, కత్తి లక్ష్మణ్, పోకూరి జ్ఞానేశ్వర్, కార్తీక్, వంశీ, నరసింహ, పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 21 ఏప్రిల్ 2024






## సుపరిపాలన స్థాపనకు ఆర్థికంగా చేయూతనివ్వాలి!

శతఘ్ని న్యూస్: అమలాపురం, రాష్ట్రంలో అరాచక పాలన పోయి ఉమ్మడి కూటమి నేతృత్వంలో సుపరిపాలన స్థాపనకు అందరి సహకారం అవసరమని జనసేన పార్టీకు చెందిన ఎన్ఆర్ఐ మంచెం మైనరబాబు అన్నారు. అమలాపురం నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావుకు ఆర్థికంగా తోడ్పాటు నివ్వడం ద్వారా మరింత ముందుకు వెళ్లగలరని ఆశాభావం ఆయన వ్యక్తంచేశారు. పార్టీ విరాళంగా ఆయన తండ్రి మంచెం బాలకృష్ణ పేరుమీద రూ.50,000 చెక్కును ఆనందరావుకు అందజేశారు. ఈసందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఈమధ్య ఈ ఎన్నికలు పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతోన్న యుద్ధం అని అంటున్నారని, వైసీపీ అభ్యర్ధులకు దొడ్డిదారిన ఆర్ధికంగా బలాన్ని ఇస్తూ ఈసారి ఎలాగైనా గెలవాలని కుటిల యత్నాలు వైసీపీ పాలకులు చేస్తున్నారని మండి పడ్డారు. అయితే ఈ వైసీపీ ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలనపై విసుగెత్తిన ప్రజలు స్వచ్ఛందంగా ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మైనర్ గారి లాంటి వారు పార్టీ విరాళం అందివ్వడం ద్వారా ఉమ్మడి ఊటమి ప్రభుత్వ సిద్ధాంతాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వినియోగిస్తామన్నారు. ఆయనకు ఆనందరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు లింగోలు పండు, ఇసుకపట్ల రఘుబాబు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, ఆకుల బుజ్జి, గొల్లవిల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తల బోసు, నల్లా వెంకటేశ్వరరావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు మద్దింశెట్టి సురేష్, తెలుగుదేశం మండల అధ్యక్షులు ఆరిగెల నానాజీ, అరిగెల నరేష్ పాల్గొన్నారు.

## వైసీపీకి గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు!



శతఘ్ని న్యూస్: నెల్లూరు: వైసీపీకి గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిల్లకూరు లోని మిక్స్ డ్ కాలనిలో శనివారం ఎన్.డి.ఏ అభ్యర్ధులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, బాధ్యతాయుత సిఎం పదవిలోనుంది పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగత దూషణ చేస్తున్న కోడ్ ను ఉల్లంఘించిన జగన్ పై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత జీవితం గురించి విమర్శలు చేస్తున్న జగన్ ను ప్రజలు అసహ్యంచుకుంటున్నారన్నారు. ఎన్.డి.ఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తు, ఎంపీ అభ్యర్థి వర ప్రసాద్ కు కమలం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంద్రవర్ధన్, సాయి, తిరుపాల్, సచ్చల శ్రీను, వెంకటేశ్వర్లు, అక్బర్, క్రాంతికుమార్, వేణు, శ్రీనాథ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాకలపూడిలో ఇంటింటా జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: జనసేన నాయకులు పేదిరెడ్ల ప్రసాద్ రావు, రెడ్డి చందు, గ్రామ అధ్యక్షులు గంట ప్రసాద్ ఆధ్వర్యంలో వాకలపూడి రామకృష్ణ నగర్, శెట్టిబలిజ ప్రాంతాలలో జనసేన నాయకులు పృధ్వి రాజు, టీడీపీ నాయకులు, నూరుకుర్తి వెంకటేశ్వర రావు, రాందేవు సీతయ్య దొర, బీజేపీ నాయకులు రంభాల వెంకటేశ్వర రావు, యార్లగడ్డ రాంకుమార్, జనసేన నాయకులు గింజల శ్రీనివాస్ లతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి రాబోయే ఎన్నికలో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించమని కోరిన జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాబోయే మా ఉమ్మడి ప్రభుత్వంలో 6 నెలలు లోపుగా మౌలిక వసతులు కల్పిస్తామని, ప్రతీ ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని, స్థానిక యువతకి కంపినిలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, వాయు కాలుష్య నియంత్రణ పై శ్రద్ధ చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ఎన్డీఏ కూటమి ప్రభుత్వ స్థాపనతోనే సాధ్యం!



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: 1వ డివిజన్ మహాత్మా గాంధి కాలనీలో చంద్రబాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి దగ్గుపాటికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి. శనివారం అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ కి మద్దతుగా 1వ డివిజన్ మహాత్మా గాంధీ కాలనీలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి ప్రచారం నిర్వహించారు. ముందుగా వీరు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు జన్మదినం సందర్భంగా డివిజన్ నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి ఇంటింటికి తిరిగి దగ్గుపాటి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్ధించి మహిళా సాధికారత సాధించాలంటే రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు తగ్గి మహిళలకు సముచిత స్థానం దక్కాలంటే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకుంఠం రమణ, గుడిపూడి శీన, చంద్రమౌళి, ఖాదర్, నాగరాజు, ఎర్రి స్వామి, రంగా, ఇమ్రాన్, లక్ష్మి, మాబున్నీ, ముక్తియార్, శైలజ, గురులక్ష్మీ, గాయత్రి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పార్వతీపురం మండలంలో గ్రామ బాట

శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గంలో, పార్వతీపురం మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి అధ్యర్యంలో జనసేన పార్టీ మండల టీం గ్రామ బాట చేపట్టింది. రానున్న ఎన్నికల్లో పార్వతీపురం మండలంలో గల గ్రామ పంచాయితీలలో జనసేన గ్రామ బాట కార్యక్రమం గత నాలుగు రోజులుగా జరుగుతుంది అందులో భాగంగా రావికోనా పంచాయతీలో రావికోన, బట్టి వలస, రాగాలగూడ గ్రామాలలో గ్రామ బాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షురాలు ఆగూరు మణి ఆదేశాల మేరకు జనసేన నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యంగా సూపర్ సిక్స్ పధకాలు ఆవశ్యకతను గూర్చి వివరించారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనుల విజయ్ చంద్రని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు అలాగే ఉమ్మడి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు అలాగే గ్రామ పెద్దలు, యువతతో కలిసి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్డు, పెన్షన్లు, రక్షిత త్రాగునీరు, ఆగిన ఇల్ల, కాలువలు, పారిశుద్ధ్యం గురించి పరిష్కారించే దిశగా కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు జిల్లా కార్యక్రమాల కార్య నిర్వహణ కార్యదర్శి చిట్లు గణేశ్వరరావు ఖాతా విశ్వేశ్వరరావు, అక్కెన భాస్కరరావు, బండపల్లి జనార్ధన్ (జానీ) రవి, అన్న బత్తుల దుర్గాప్రసాద్, సంతు, తేజ, పాలీల మన్మధ, కుమ్మరి జగదీష్, లక్ష్మీనారాయణ దుంకి, ఆగూరు మహేష్, మరియు తెలుగు దేశం పార్టీ స్థానిక నాయకులు తదితరులు మరియు ఆ గ్రామ పెద్దలు, యువత అందరూ పాల్గొని విజయవంతం చేశారు.



## టిబికె జేఏసీ కన్వీనర్ దాసరి రాముని కలిసిన ఏపీ శివయ్య



శతఘ్ని న్యూస్: ఐరాల: ఐరాల మండలం టీబీకె జెఏసి కన్వీనర్ దాసరి రాముని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య. దాసరి రాము నీ కలిసి దుశ్శాలతో ఘనంగా సన్మానించిన చిత్తూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య. టి బి కే జేఏసీ కన్వీనర్ దాసరి రాము మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు అందరూ కృషి చేసి అఖండ విజయం తో గెలిపించుకుని ఉమ్మడి అభ్యర్థి ఏపీ ముఖ్యమంత్రి గా చేయడం కోసం రాత్రి పగలు కష్టపడి పని చేయాలని తెలియజేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 21 ఏప్రిల్ 2024





## జగన్ ఐదేళ్ల పాలనలో పేదలకు కలగా మిగిలిన సొంతింటి కల



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: పేదలకు సొంతింటి కల సాకరం చేస్తానని సీఎం జగన్ మోసపు హామీలతో పేద ప్రజలను ఐదేళ్ల పాటు మభ్యపెట్టారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో పేద ప్రజలకు కనీస అవసరాలు కల్పించటంలో విఫలమయ్యారని మండి పడ్డారు. 'ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ సొంతింటి కల నెరవేరుస్తా.' అని జగన్ చెబితే నమ్మి ఓట్లు వేసిన పాపానికి పేదలకు రిక్తహస్తలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. 'పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టిస్తాం.. ఐదేళ్లలో 25 లక్షల గృహాలు నిర్మిస్తామ'ని గొప్పలు చెప్పారని. ఇదే విషయాన్ని గొప్పగా నవరత్నాల మ్యానిఫెస్టోలోనూ ముద్రించారని గుర్తు చేశారు. జగనన్న కాలనీల పేరుతో అవినీతి 'మేము కట్టేవి ఇళ్లు కాదు.. ఊళ్లం'టూ ఉపన్యాసాలు ఇచ్చారని, కనీసం ఊళ్లకు దూరంగా పొలాల్లో సెంటు భూమి కేటాయించి పునాది రాళ్లు కూడా వేయకుండానే అంతా అయిపోయిందని ప్రజలను ఏమార్చేప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. ఇప్పటికి జగన్ ప్రభుత్వం చేపట్టింది 18.43 లక్షల ఇళ్ల నిర్మాణమేని, ఎన్నికల తర్వాత వెళ్లే పోయే ప్రభుత్వం మిగిలిన ఈ 18.43 లక్షల నిర్మాణాలను 2023 డిసెంబర్ నాటికే తామే పూర్తి చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగనన్న కాలనీల ఏర్పాటు పేరుతో ఎక్కడిక్కడ అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు కోట్ల రూపాయాల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. చిలకలూరిపేటలోనూ జగనన్న కాలనీల విషయంలో పెద్ద ఎత్తున్న అవినీతి చోటు చేసుకుందని తెలిపారు. చాలా చోట్ల వైసీపీ నేతలు, వారి అనుచరులకు మేలు జరిగేలా ప్రైవేటు స్థలాల కొనుగోలు జరిగిందన్నారు. ఎక్కువ భాగం లబ్దిదారులకు వారు నివాసం ఉండే ప్రాంతానికి కిలోమీటర్ల దూరంలో.. లేదంటే.. కొండలు, గుట్టల మీద, చెరువుల పక్కన.. లోతట్టు ప్రాంతాలు, మునకకు గురయ్యే చోట స్థలాల్ని కేటాయించారని, ఈ ప్రాంతంలో ఇళ్లు కట్టుకొని స్థిర నివాసం ఉండటం అసాధ్యమన్నారు. ఇళ్లు ప్రారంబించి అప్పులతో మిగిలారు. అధికారులు, వైసీపీ నాయకుల టార్గెట్ల కోసం నిర్మానుష ప్రాంతాల్లో ఇళ్లు ప్రారంభించిన లబ్దిదారులు పూర్తి కాని ఇళ్లలోకి వెళ్లలేక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేదని ఆ ప్రాంతంలో వెళ్లలేక అనేక మంది వచ్చిన ధరకు తెగనమ్ముకొని ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫలితంగా జగనన్న కాలనీలు ప్రస్తుతం పునాదుల్ని దాటని ఇళ్లు. మొండి గోడలతో దర్శనమిస్తోన్నాయని వెల్లడించారు.

## ఓటమి భయంతోనే భౌతిక దాడులకు తెగబడుతున్న వైసీపీ




శతఘ్ని న్యూస్: గుంటూరు: ఒక్కఛాన్స్ ఒక్క చాన్స్ అంటే ఎంతో నమ్మకంతో అధికారాన్ని ఇచ్చిన ప్రజలకు నరకం చూపిస్తూ సాగిన వైసీపీ ఐదేళ్ల పాలనపై ప్రజల్లో ఆగ్రహావేశాలు ఆకాశాన్నంటాయని, రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే వైసీపీ నేతలు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్లా మాధవి ప్రచార వాహనంపై రాళ్లు వేయటమే కాకుండా వ్యాన్ డ్రైవర్ ను గొంతు పట్టుకొని వైసీపీ నేతలు భౌతిక దాడికి పాల్పడటంపై ఆయన శనివారం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భౌతిక దాడులకు ఆస్కారం లేదన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల ప్రచారం చేసుకోవటం రాజ్యాంగం కల్పించిన హక్కన్నారు. అలాంటి హక్కును తమ దౌర్జన్యాలతో వైసీపీ నాయకులు కాలరాయాలని చూస్తున్నారని మండిపడ్డారు. తమ దాష్టీక పాలనతో ప్రజల మద్దతు కోల్పోయిన వైసీపీ అరాచకాలు సృష్టించి ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా కూడా వైసీపీ దుర్మార్గాలను అడ్డుకోవటంలో వ్యవస్థలు విఫలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల దాడులపై పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. మా సహనానికి ఓ హద్దు ఉంటుందని వైసీపీ నేతల్ని హెచ్చరించారు. తాము చట్టానికి, రాజ్యాంగానికి లోపడే ముందుకు సాగుతున్నామన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా కూటమి అభ్యర్థుల విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. స్వేచ్ఛాయిత ఎన్నికల నిర్వహణకు ఈసీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అధికారులు, పోలీసులు చట్టవ్యతిరేకమైన, రాజ్యాంగ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే వెంటనే ఎన్నికల కమీషన్ కు తెలియచేయాలని ప్రజల్ని ఆళ్ళ హరి కోరారు.

